జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 25 | జూన్ | 2026 ◆ పేజీలు : 5



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఈ నెల 28 29 30 తేదీలలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఐ డి ఓ సి లోని మొదటి అంతస్తులో గల ప్రేరణ మీటింగ్ హాల్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, కార్యక్రమ అధికారి డా. ప్రతాప్ సంపత్ కుమార్, డిప్యూటీ జిల్లా వైద్య మరియు

మిగతా 2 లో...



# ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- గ్రామీణ రహదారి పనులకు 17 కోట్ల 48 లక్షల నిధులు
- పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యం
- ప్రజలకు సులభ రవాణా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- బోనకల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి

**బోనకల్, జూన్ 24 (ప్రజాజ్యోతి):** ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం బోనకల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి శంఖుస్థాపనలు చేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో చిరునోముల నుండి వత్స వాయి ఆర్ అండ్ బి రోడ్ వరకు రూ. 320 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్, ముష్టికుంట గ్రామంలో ముష్టికుంట ఎస్సి కాలనీలో రూ. 73 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి నాగులవంచ–చొప్పకట్లపాలెం పీఆర్ రోడ్ వరకు రూ. 475 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి గార్లపాడు వరకు రూ. 550 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, బోనకల్ ఆర్ అండ్ బి రోడ్ నుండి చిరునోముల వరకు రూ. 330 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు

మిగతా 2 లో...

## కెసిఆర్ కుటుంబ పాలన దోపిడిమయం

- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- పదేళ్ల పాలనలో తెలంగాణ సర్వనాశనం అయ్యింది..
- అప్పటి అప్పులు ఇప్పుడు తీరుస్తున్నాము..



**వైరా, జూన్ 24, ప్రజాజ్యోతి** కెసిఆర్ కుటుంబ పాలనలో తెలంగాణ దోపిడి గురైంది, పదేళ్లు పాలించి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈనెల 30న ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రజా దీవెన సభకి విచ్చేస్తున్న సందర్భంగా సభ ఏర్పాట్లు, పర్యవేక్షణ నిమిత్తం బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ గతంలో పాలించిన కేసీఆర్ ప్రభుత్వం పైన విమర్శల వర్షం కురిపించారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా పాలన నడుస్తుందని, గత కేసిఆర్ ప్రభుత్వంలో నియంతృత్వ పాలన కొనసాగిందని విమర్శించారు. ప్రజాదీవెన సభలో ముఖ్యమంత్రి

మిగతా 2 లో...

## బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- 2026-27లో పంట రుణాల పంపిణీ లక్ష్యాలను 100 శాతం సాధించాలి
- విద్యా రుణాలపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించాలి
- మహిళా సంఘాల ఎన్‌పీఏల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి మరింత పాటుపడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం

మిగతా 2 లో...



## ఎస్.ఐ.ఆర్ పై అవగాహన ప్రదర్శన

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి )** ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న సర్ పై బిఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో హెలికాప్టర్ దిగిన కేటీఆర్ కు గులాబీ సైనికులు అపూర్వ స్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణములోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సర్ (ప్రత్యేక సవరణ కార్యక్రమం) పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన





హాజరై, అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ కేసీఆర్ రావాలి దుష్ట కాంగ్రెస్ పోవాలి అంటున్నారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని 294 బూత్ లలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూతు స్థాయి ఏజెంట్లు సమిష్టిగా కృషి చేసి ఇంటింటికి వెళ్లి సర్ కార్యక్రమం పై ఓటరుకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు గురించి వివరించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు

మిగతా 2 లో...

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి




(మొదటి పేజీ తరువాయి...)

ఆరోగ్య అధికారి డా. వేణు మాధవరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డా.రామారావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలోని మురికివాడలు వలస సంచార జనాభా,రవాణా కూడళ్లు,అధిక ప్రమాద ప్రాంతాలు ను ముందస్తుగా గుర్తించటం జరిగిందని, గుర్తించిన అట్టి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నిర్మాణ ప్రదేశాలు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు అధికంగా నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.అలాగే ఇంటింటి సర్వేలు 29, 30తేదీలలో నిర్వహించి అర్హులైన పిల్లలను గుర్తించి, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రజలు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్.ఐ.ఆర్ పై అవగాహన ప్రదర్శన



(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలందరూ మోసపోయారన్నారు. స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచి 2014 సంవత్సరం వరకు రైతుల వద్ద నుంచి వివిధ పన్నుల రూపంలో ప్రభుత్వాలు డబ్బులు వసూలు చేసేవని, రైతుల కష్టాలను గుర్తించిన కేసీఆర్ రైతుకు పెట్టుబడి సహాయంగా ప్రతి సంవత్సరానికి రెండు పర్యాయములు రైతుబంధును అందించారని అన్నారు. ఖమ్మం జిల్లా రైతుల పొలాలకు సాగునీరు 7, ఎకరాలను సస్యశ్యామలం చేయాలని సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని రూ.10 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మొదలైన ప్రాజెక్టు రూ.8 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాములోనే ఖర్చు చేశామన్నారు. 80 శాతం పూర్తయిన సీతారామ ప్రాజెక్టును మీ అందరి ఆశీర్వాదంతో మరొకసారి ముఖ్యమంత్రిని చేసి ఘనంగా ప్రారంభించుకుందామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని , బిఆర్ఎస్ పార్టీ లో సభ్యత్వంపై సుముఖంగా ఉన్న వ్యక్తులను యాప్ ను ఉపయోగించి ఏ విధంగా సభ్యత్వ నమోదు చేసుకోవాలో తెరపై ప్రదర్శించి వివరించారు. పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి వెంకటకృష్ణ పేద విద్యార్థులకు సహాయం చేయాలని ఆలోచనతో కల్లూరు పట్టణానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు దీక్షిత్ నాయక్, అఫ్రోజ్ సమీనా కు కేటీఆర్ చేతులు మీదుగా లాప్టాప్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన రావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్ ,బొమ్మెర రామమూర్తి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, వల్లభనేని పవన్, వీరపనేని బాబీ రాధిక, కొత్తూరు ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు

(మొదటి పేజీ తరువాయి...)

శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... మధిర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన, అభివృద్దే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ, పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామీణ రహదారి పనులకు సుమారు రూ. 17 కోట్ల 48 లక్షలు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఈ యాకూబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, డిపిఓ రాంబాబు, మండల తహసీల్దార్ చల్లారి సుధాకర్, ఎంపిడిఓ రురావత్ రమాదేవి, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లల మర్రి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ)సమావేశంలో బ్యాంకుల 2025-26 ఆర్థిక సంవత్సర పని తీరును సమీక్షించి, 2026-27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాల రుణాల విభాగంలో నిర్దేశించుకున్న రూ.11,635.78 కోట్ల లక్ష్యానికి గాను, రూ.12,551.44 కోట్లు అందించి, 107.87 శాతం నమోదు చేసినందుకు జిల్లా బ్యాంకింగ్ రంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రుణాలు పంపిణీలో జిల్లా బ్యాంకులు ముందంజలో ఉన్నాయని, వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.8378.18 కోట్ల లక్ష్యానికి గాను రూ.9841.64 కోట్లు రుణాల రూపంలో అందించి,117.47 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.4,487.89 కోట్లు కాగా,రూ.4,008.20 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్ల పంపిణీలో 134.82 శాతం ప్రగతి నమోదైందన్నారు.ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,968 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,293 కోట్ల రుణాలు పంపిణీ చేసి 77.25 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు. విద్యా రుణాల విషయంలో రూ.96.98 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.28 కోట్లు మాత్రమే పంపిణీ కావడం గమనార్హమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు విద్యా రుణాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ రుణాల పంపిణీలో 238 శాతం లక్ష్య సాధన నమోదైందని,జిల్లాలో ప్రస్తుతం 232 బ్యాంకు శాఖలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు.జిల్లాలో స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా ముద్ర పథకం క్రింద రూ.536 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (PMEGP) కింద రూ.13.17 కోట్ల వ్యయంతో 271 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 2,981 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు.ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం (PMFME) క్రింద 65 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 1,554 దరఖాస్తులకు బ్యాంకులు ఆమోదం తెలపగా, 1524 మందికి రూ.12.43 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని 9,599 స్వయం సహాయక సంఘాలకు రూ.891.67 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. అయితే 1,036 సంఘాలకు సంబంధించిన రూ.25.56 కోట్ల ఎన్పీఏలు ఆరు నెలలకు పైగా పెండింగ్లో ఉన్నాయని, వాటి తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 1,070 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు సంబంధించి 171 యూనిట్లు గ్రౌండింగ్ దశలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్ సాయి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్, ఎస్సీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం ఎల్డిఎం రవి ప్రసాద్, ఇతర బ్యాంక్ అధికారులు,ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కుటుంబ పాలన దోపిడిమయం

(మొదటి పేజీ తరువాయి...)

రైతులకు పెద్ద మొత్తంలో రైతుబంధు ఒకేసారి రైతులందరికీ ఇవ్వనున్నట్టు తెలియజేశారు. లక్ష మంది రైతులు పాల్గొని సభని జయప్రదం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రైతులకు నిధుల విడుదల లాంచ్ చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా, పేదల ప్రభుత్వంగా పరిపాలన కొనసాగిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు పేదలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే జిల్లాల వారీగా నియోజకవర్గాల్లో ఆయా గ్రామాల్లో వేల సంఖ్యలో ఇళ్లు నిర్మించామని తెలియజేశారు. రాబోవు కాలంలో అనేక సంక్షేమ పథకాలతోని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల అండదండగా నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలు రైతులకు ఇప్పటికే అందించామని తెలియజేశారు. జిప్సం కొరత, యూరియా కొరత లేకుండా చేశామన్నారు. రైతుల అందుబాటులోకి ఎరువులు నిలవ ఉంచామని చెప్పారు. రైతులెక్కడ ఇబ్బంది పడకుండా అడిగిన రైతుకు వెంటనే డెలివరీ చేసే విధంగా ఎరువులన్నీ నిల్వ ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సుడా చైర్మన్ పువ్వల దుర్గాప్రసాద్, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, వైరా మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, సర్పంచుల సంఘం వైరా మండల అధ్యక్షులు శీలం శేఖర్ రెడ్డి, ముల్లపాటి సీతారాములు, సీలం వెంకట నర్సిరెడ్డి, ఏదులూరి సీతారాములు, వేముల రత్నాకర్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల ఏ ఐ శిక్షణ కార్యక్రమం



**మధిర, ప్రజాజ్యోతి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో "అన్న-అక్క ఇంటర్న్షిప్" కార్యక్రమంలో భాగంగా 5వ సెమిస్టర్ విద్యార్థులకు రెండు రోజుల పాటు ఏ ఐ డిజిటల్ లెర్నింగ్పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం లోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఐటీ నిపుణుడు బి. కృష్ణ కిషోర్ మాస్టర్ ట్రైనర్గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధస్సు ఏ ఐ డిజిటల్ లెర్నింగ్ మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన విద్యార్థులు సమీప పాఠశాలలను సందర్శించి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏ ఐ ఆధారిత నూతన సాంకేతికతలపై ప్రత్యక్ష శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు విద్య, ఉపాధి, పరిశోధన రంగాలలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందని అన్నారు. విద్యార్థులు ఏ ఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై పట్టు సాధించడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ మాట్లాడుతూ, అన్న-అక్క ఇంటర్న్షిప్ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఏఐ ఆధారిత సాంకేతికతలపై శిక్షణ అందించడం ద్వారా వారిలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని తమ జ్ఞానాన్ని సమాజానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారిణులు డా. ఎస్. ఇందిర, డా. పి. సుజాతతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ.సి.డి.ఎస్ సమిష్టి కృషితో క్షేత్రస్థాయిలోకి సేవలు



**కల్లూరు జూన్24(ప్రజా జ్యోతి )** ఐసిడిఎస్ లో పనిచేస్తున్న సిబ్బంది సమిష్టి కృషితో గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులకు క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్నామని, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రమీల అన్నారు. కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో ప్రమీల మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా ఐసిడిఎస్ కు ఉద్యోగులు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కల్లూరు ప్రాజెక్టు లో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. సిడిపిఓ నిర్మలా జ్యోతి మాట్లాడుతూ కల్లూరు ప్రాజెక్ట్ అన్ని విషయాలలో క్షేత్రస్థాయిలో అంగన్వాడి టీచర్ల నుంచి సూపర్వైజర్లు సేకరించిన రిపోర్టులను ఉన్నత అధికారులకు అందించడంలో సహకరించిన ఏ సి డి పి ఓ లు, సూపర్వైజర్లు, ఆఫీస్ సిబ్బంది క్లర్కులు, టెక్నికెల్ అసిస్టెంట్లు,కంప్యూటర్, సిబ్బంది, సబార్డినేట్ లని అభినందించారు. బదిలీపై వెళ్లిన ఏసీడీపీఓ నవ్య, సూపర్వైజర్లు సంధ్యారాణి, సత్యవతి, సీనియర్ అసిస్టెంట్ శివరామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ పృధ్వి, సభార్డినేట్ రామును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ లు సునీత మెహరున్నీసా బేగం, పద్మ ,కృష్ణ శ్రీ, ఆఫీస్, సూపర్వైజర్లు క్లర్కులు ముత్తయ్య, శ్రీనివాసరావు, అచ్యుత్ జిల్లా పోషణ అభియాన్ కొమ్మినేని బాబు, శ్రీనివాస్, సబిరా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయురాలు కమలమ్మ

- సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు..





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** మండలంలోని కస్నాతండా గ్రామానికి చెందిన సీపీఎం నాయకురాలు భూక్య కమలమ్మ ఆదర్శప్రాయురాలని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు.కమలమ్మ దశదినకర్మ సందర్భంగా కస్నాతండాలో బుధవారం కమలమ్మ చిత్రపటానికి బీవీరాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జూలకంటి రంగారెడ్డి,జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,వ్యకాస అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ లు బుధవారం కమలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కమలమ్మ తన ఇద్దరు కుమారులను వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం,పాలేరు డివిజన్ కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు లను ప్రజా ఉద్యమాలకు అందించి ఎందరో మహిళలకు ఆదర్శం అన్నారు.కమలమ్మ భర్త సామ్య నాయక్ ను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్,బుగ్గవీటి సరళ,కల్యాణం వెంకటేశ్వరరావు,వై.విక్రమ్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు,బండి పద్మ,మెరుగు సత్యనారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్,గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,ఉరడీ సుదర్శన్ రెడ్డి,ఎస్కే. బషీరుద్దీన్, తుమ్మా విష్ణువర్ధన్,దొంగల తిరుపతిరావు,గుడవర్తి నాగేశ్వరరావు,కొమ్ము శ్రీను,నందిపాటి మనోహర్,రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు సిద్దినేని కోటయ్య,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పెరుమళ్ళపల్లి మోహన్ రావు,పొన్నం వెంకటరమణ,కారుమంచి గురవయ్య, ఏటుకూరి ప్రసాదరావు,చావా నాగేశ్వరరావు,జక్కంపూడి నాగేశ్వరరావు, ఏపూరి వర కుమార్,పొన్నం భాస్కరరావు,అద్దంకి తిరుమలయ్య, పుచ్చకాయల నాగేశ్వరరావు,నందిగామ కృష్ణ,పాపిట్ల సత్యనారాయణ,కాచిరాజుగూడ సర్పంచ్ బానోత్ హరి,కస్నా తండా ఉపసర్పంచ్ అవిరేణి నాగరాజు, పొన్నం మురళీకృష్ణ,చాంద్ పాషా,సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,రామ్మూర్తి నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం తదితరులు ఉన్నారు.

## వికలాంగురాలికి వీల్ చైర్ అందజేత మంత్రి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి:** దివ్యాంగురాలు అడిగిన వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీల్ చైర్ ను అందించి మంచి మనస్సు ను చాటుకున్నారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన బొమ్మా లక్ష్మి అనే మహిళ కు ఇటీవల అనారోగ్యం కారణంగా కాలును తొలిగించారు. దీంతో ఒంటి కాలుతో ఇబ్బందులు పడుతుంది. గమనించిన స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి కి సమస్య ను వివరించారు. స్పందించి మంత్రి శ్రీనివాసరెడ్డికి తెలియజేయగా.. వెంటనే వీల్ చైర్ ను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో దివ్యాంగురాలికి మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా బాధితురాలికి అందించారు. ఆ కుటుంబం మంత్రి శ్రీనివాసరెడ్డి, దయాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లాని మల్లిఖార్జున్రావు, అయోధ్య రామయ్య, జిక్కుల నాగేశ్వరరావు, వీరేష్, బొమ్మ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు నగదు ప్రోత్సాహం

**కల్లూరు, జూన్ 24 :** ప్రజా జ్యోతి వెన్నవెల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా గ్రామానికి చెందిన ఆవుల రవి (స్కిల్ ఇండియా సర్వీసెస్ మేనేజర్) విద్యార్థులను నగదు పురస్కారాలతో సత్కరించారు. పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని దీక్షితకు రూ.5,000, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థి దీపక్‌కు రూ.2,500 నగదు బహుమతిగా అందజేశారు. అలాగే ఉత్తీర్ణత సాధించిన మిగిలిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున అందించి, మొత్తం రూ.12,500 లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవుల రవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి భవిష్యత్తులో కూడా తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమ్మంపాటి లక్ష్మి, ఉపసర్పంచ్ ఉప్పు నాగమణి, రిటైర్డ్ హెచ్ఎం కావేటి కృష్ణయ్య, చిన్నకోరుకొండి కాంప్లెక్స్ హెచ్ఎం రమణయ్య, జెడ్పీహెచ్ఎస్ వెన్నవెల్లి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు పఠాన్ రహీం తదితర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రహదారుల పై గేదెలు కట్టేసినందుకు నోటీసులు అందజేత



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి:** మండలం లోని మంగాపురంతండా పంచాయతీ లోని చిన్నతండా లో రహదారి పై గేదెలు కట్టేసిన వారికి పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గ్రామానికి చెందిన తేజావత్ బాల్యా అనే మరియు మరి కొంత మంది రహదారి ని పై గేదెలు కట్టేశారు. దీని వలన గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పై తండాకు చెందిన ధీరావత్ పుష్పావతి అనే మహిళ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరాలు విచారణ కు ఆదేశించారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి గేదెలు కట్టేసిన బాల్యా తో పాటు మరి కొంత మందికి నోటీసులు అందించారు. పంచాయతీరాజ్ "యాక్ట్ ప్రకారం మీ పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్ లో పేర్కొన్నారు. కార్యదర్శి మాట్లాడారు...రహదారు లపై గేదెలు కట్టేసి... ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రహదారి పంచాయతీ పై దేవాదాయ శాఖ అధికారులు విచారణ



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి:** మండలం లోని మంగాపురంతండా పంచాయతీ లో రహధారి పంచాయతీ పై దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. మంగాపురంతండా పంచాయతీ లో రహదారి విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయి లో పంచాయతీ జరిగింది. దేవాదాయ శాఖ కు చెందిన భూములు కావటంతో బుధవారం దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్ క్షేత్ర స్థాయి లో విచారణ చేపట్టారు. స్థలాలు, భూములు, రహదారులను పరిశీలించారు. ఇరువర్గాల తో పాటు గ్రామ పెద్దలతో చర్చించారు. నేలకొండపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూమలలో పలువురు ఇళ్లు ను నిర్మించుకున్నారని...రహదారి పంచాయతీ తేలాలంటే గ్రామంలోని చాలా వరకు ఇళ్లను తొలిగించాల్సి ఉంటుందని తేలింది. ఈ పంచాయతీ పై మూడు రోజులలో నివేదిక జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కు నివేదిక ను అందించనున్నట్లు ఈవో శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి, గ్రామ పాలన అధికారి నాగలక్ష్మి, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత దూరలవాట్లకు దూరంగా ఉండాలి

- టౌన్ ఏసిపి రమణమూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితంలో దుష్పరిణామాలు ఎదురవుతాయని విద్యార్థులు,యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సూచించారు.బుధవారం నగరంలోని ఉమేన్స్ కాలేజ్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు,జీవనంపై చూపే ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు మాదకద్రవ్యాల నివారణలో భాగాస్వాములై మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీలలోని విజేతలకు టౌన్ ఏసీపీ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలి

- 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగా రావు
- రూ.15 లక్షలతో శ్రీ చైతన్య నగర్–3లో శంకుస్థాపన





**ఖమ్మం రూరల్ (ప్రజా జ్యోతి):** ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను త ప్పనిసరిగా పాటించాలని సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు అన్నారు. బుధ వారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో గల శ్రీ చైతన్య నగర్–3లో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వార్డు ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న రహదారి సమస్య పరిష్కారా నికి చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. వర్షాకాలంలో మట్టి రోడ్ల కార ణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దశలవారీగా అన్ని అంత ర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభి వృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు. నిర్మాణ పనులు వేగంగా పూ ర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీ సుకురావాలని అధికారులకు, కాంట్రా క్టర్‌కు సూచించారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో రాజీ పడకుం డా నాణ్యతతో పనులు పూర్తి చేయా లని, భవిష్యత్తులో మరిన్ని మౌలిక వస తుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయ న పేర్కొన్నారు. అలాగే రోడ్డు ఏర్పాటు కు నిధులు కేటాయించినందుకు మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోసూరి బాబురావు, కాలనీ వాసు లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ముష్టికుంట్లలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమా ర్కకు వినతి



**బోనకల్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామం లో పర్యటించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ పాఠశాల పారిశుధ్య కార్మికుల సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని బుధవారం విన్నవించారు. ఈ సంద ర్భంగా సంఘం మండల అధ్యక్షురాలు మాదంశెట్టి రాధా, మండల కార్యదర్శి బెజవాడ శిరీష లు వినతిపత్రాన్ని అందజేశారు. పాఠశాలల్లో పారిశుధ్య సేవలు అందిస్తున్న కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని నాయకులు డిప్యూటీ సీఎంకు వివరించారు. తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల చెల్లింపులో జాప్యం వంటి సమస్యలు కార్మికుల కుటుం బాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా వేతనాలు పెంచడంతో పాటు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను వర్తింపజేయా లని, ఉద్యోగ భద్రత కల్పించి సేవా నిబంధనలను రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారి సేవలకు తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ సీఎం సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## కల్లూరు విద్యాశాఖకు కొత్త సారధి

- నూతన ఎంఈఓ కు ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



**కల్లూరు, జూన్ 24:** ప్రజా జ్యోతి కల్లూరు మండల నూతన మండల విద్యాశాఖ అధికారిణి (ఎంఈఓ)గా శ్రీమతి పొదిలి పద్మ మంగళవారం కల్లూరు ఎంఆర్సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంఈఓ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అభినందనలు తెలి పారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీమతి పొదిలి పద్మ మాట్లాడుతూ మండలంలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల విద్యా అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు సమష్టిగా పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో విత్తన మేళా నిర్వహణ

- రైతులకు ఆధునిక సాగుపై అవగాహన



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను కూసుమంచి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడీఏ) సతీష్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు "కేతి బచావో అభియాన్" కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పిం చారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) ఉమా నాగేశ్ రైతు లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ పీఎం–కుసుమ్ పథకం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు విధానాలపై వివరించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. వ్యవ సాయ రంగంలో ఆధునిక సాంకేతికతలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా షైన్ హైస్కూల్ నిర్వహణ

- పాఠశాల విద్యార్థుల కు తీవ్ర ఇబ్బందులు
- తక్షణమే బోనకల్ ఎంఈఓ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వల్లం కొండ సుశాంత్




**బోనకల్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** మండలంలోని షైన్ హై స్కూల్‌ను నిర్వాహకుడు ఎస్కే పాషా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠ శాల నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వల్లం కొండ సుశాంత్ అన్నారు. దీనితో పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలియజే శారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ వ్యవహారంపై బోనకల్ మండల విద్యాశాఖ అధికారి వెంటనే వి చారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవా లని ఆయన కోరారు. అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహణ జరుగుతున్న ట్లయితే, విద్యాశాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల విద్యకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిఎస్సి హెల్త్ టెస్టులు రద్దు చేయాలి

- ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు నిధులు ఇవ్వద్దు
- జూన్ 30న తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి
- సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీని వాసరావు



**బోనకల్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** సిఎస్సి హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయా లని సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు అన్నారు. సి ఐటియు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం స్థానిక సిఐ టియు కార్యాలయంలో మండల అధ్యక్షులు షేక్ బుజ్జి మేస్త్రి అధ్యక్షతన బుధ వారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూ నియన్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ... సిఎస్సి హెల్త్ టెస్టు లను రద్దు చేయాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు నిధులు ఇవ్వొద్దని, జూన్ 30వ తారీఖున మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ ధర్నాకు కార్మికులు అధి క సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల అం దరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకి వచ్చే సంక్షే మ పథకాలను అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వివాహ కానుకగా లక్ష రూపాయలు ఇవ్వాలని డి మాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, సిఐటి మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ కె బుజ్జి మేస్త్రి, ఎస్ కె మీరా, భూనోత్ కృష్ణ, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, నాగంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఏదు లాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన గోవింద వీర భద్రం – సత్యవతి దంపతుల కు మారుడు రాజేష్ వివాహం సుష్మ తో బుధవారం స్థానిక పివిఆర్ గార్డె న్‌లో ఘనంగా జరిగింది. ఈ వివా హ వేడుకకు ముఖ్య అతిథిగా హాజ రైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకు లు భూక్యా సురేష్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# డైనమిక్ ఎంఈఓ నివేదితకు ఘన అభినందనలు



**కల్లూరు, జూన్ 24: ప్రజా జ్యోతి** కల్లూరు మండల విద్యాశాఖ అధికారిణి (ఎంఈఓ)గా విధులు నిర్వహించిన శ్రీమతి పత్తిపాటి నివేదిత అనివార్య కారణాల వల్ల స్వచ్ఛందంగా బాధ్యతల నుంచి తప్పుకోవడంతో, టీఎస్ యూటీఎఫ్ నాయకులు మరియు మండల ఉపాధ్యాయులు ఆమె సేవలను కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ముఖ్యంగా 2024 డీఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ల నుంచి ఎస్ఆర్ ఎంట్రీలు, ఎంప్లాయీ ఐడీలు, టీఎస్‌జీఎల్ఐ ఫారాలు, పోలీస్ వెరిఫికేషన్, హెల్త్ కార్డులు, ఎస్ఆర్ అప్‌డేట్లు తదితర అన్ని సేవలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వేగవంతంగా పూర్తి చేయడంలో ఆమె విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఏ పని కోసం వచ్చినా వెంటనే స్పందించి, అవసరమైన సంతకాలు, ధ్రువీకరణలు ఆలస్యం లేకుండా పూర్తి చేసి సహకరించారని తెలిపారు. అలాగే సీనియర్ ఉపాధ్యాయుల గెజిటెడ్ సంతకాల విషయంలోనూ పూర్తి సహకారం అందించారని, మండలంలోని నాలుగు పాఠశాలల ప్రారంభం, వాటి అభివృద్ధి, విద్యార్థుల నమోదు సంఖ్య పెంపు కోసం అహర్నిశలు శ్రమించి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. తన పదవీకాలంలో మండల విద్యాశాఖ అధికారిగా తనదైన ముద్ర వేసి, డైనమిక్ ఎంఈఓగా గుర్తింపు పొందిన శ్రీమతి పత్తిపాటి నివేదిత ఉపాధ్యాయుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ తరఫున, కల్లూరు మండల ఉపాధ్యాయుల తరఫున ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ -2026 హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్‌కు సామగ్రి పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ –2026 కార్యక్రమం అమలుకు సంబంధించి ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య,ఐఏఎస్ ఎమ్మార్వోతో కలిసి హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో పాల్గొనే ఏ ఈ ఆర్ ఓ లు, సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు, బుక్–1, బుక్–2 రిజిస్టర్లు, బి ఎల్ ఓ కిట్లు, ఓటరు అవగాహన కరపత్రాలు, పాంప్లెట్లు, స్టిక్కర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు తదితర ప్రచార సామగ్రిని అందజేశారు. ఇంటింటి సర్వే నిర్వహణ, ఫారాల నింపడం,ఓటర్ల వివరాల నమోదు,అవగాహన కల్పనకు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు అందించబడ్డాయి. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలను ఇవ్వనున్నారు. కార్యక్రమం అమలుకు అవసరమైన ప్రచార సామగ్రి, ఫారాలు, రిజిస్టర్లు మరియు ఇతర సామగ్రి సంబంధిత సిబ్బందికి అందజేయడం జరిగింది.

## తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర మరువలేనిది

- **తెలంగాణ ఉద్యమకారుల చలో కొడంగల్ ను జయప్రదం చేయండి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ నాయకత్వంలో ఈనెల 28వ తారీఖున ఆదివారం ఉద్యమకారుల హక్కుల కోసం చలో కొడంగల్ కార్యక్రమాన్ని విజయంతో చేయాలని కోరుకుంటూ ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు త్యాగాలు ఉద్యమకారుల కృషి తెలంగాణ రాష్ట్రంలో మరవలేదు నిదని ప్రపంచమే గుర్తించింది ఈ తరుణంలో గత ఉద్యమకారుడు పది సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమ కాలనీ పట్టించుకోనందున ఆనాడు ఆనాడు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాహుల్ మరియు ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు అన్ని రంగాల్లో ఆదుకుంటానని ఎలక్షన్ల ముందు మేనిఫెస్టోలో పెట్టి మాట ఇచ్చిన సంగతి మీ అందరికీ తెలిసిందే మిత్రులారా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఉద్యమకారులు నిరాశతోనే ఉన్నారు ఇటీవల కాలంలో కేకే కమిటీ ప్రభుత్వం నియమించటం కొంచెం పోరాటం కల్పించిన మిగతా పనులు లేట్ అవుతున్నాయి అని త్వరగా ఉద్యమకారులకి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సొంత నివాసం కొడంగల్ లో 100 కారులతో ఉద్యమకారుల బయలుదేరాలని రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలు తప్పకుండా ఖమ్మం జిల్లా ఉద్యమకారులు పాటించాలని కోరుకుంటూ నికాసమైన ఉద్యమకారులు ఎవరైతే ఉన్నారో వారందరు కూడా వారి సొంత ఖర్చులతో రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి ఒక వినతిపత్రం ఇచ్చి కాలయాపన చేయకుండా త్వరగా ప్రక్రియను మొదలు పెట్టాలని కోరడం కొరకు కొడంగల్ బయలుదేరాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది కావున ఈనెల 28వ తారీకు ఆదివారం ఉదయం ఖమ్మం అమరవీరుల స్థూపం నుండి ఉమ్మడి జిల్లా ఉద్యమకారులందరూ కారు ర్యాలీగా బయలుదేరాలని సకాలంలో ఉద్యమకాలు చేరుకొని మనం కార్లు మాట్లాడుకొని మరి మనిషికి ఇంత ఖర్చు పెట్టుకుని బయలుదేరాలి కాబట్టి మీకు ఈ సమాచారం అందజేస్తున్నాను ఈ సమాచారం లో ఖమ్మం జిల్లా ఉద్యమకారుల కమిటీ పెళ్లూరు విజయకుమార్ నందిగామ రాజకుమార్ మంద వెంకటేశ్వర్లు ఎదురుగట్ల చిట్టిమల్లు మహిళా నాయకురాలు రమాదేవి కొరివి ధనలక్ష్మి, మేరీ ,నాగమణి ఇంకా ఎవరికైనా పేర్లు మర్చిపోతే క్షమించండి అందుబాటులో ఉన్న వారి పేర్లు మాత్రమే రాయడం జరిగింది ఎవర్ని కించపరిచే విధంగా కాదు దయచేసి అర్థం చేసుకుంటారు అని కోరుకుంటున్నా ఈ యొక్క కార్యక్రమం విజయంతో చేయడం కోసం కాంటాక్ట్ నెంబర్ పెడుతున్నాను మీరు కాంటాక్ట్ అవ్వచ్చు పాలకుర్తి కృష్ణ ఫోన్ 9948834 78 ఫోన్ పెళ్లూరు విజయకుమార్ 9059934589 కొరివి ధనలక్ష్మి 7731955758 పోతురాజు రమాదేవి ఫోన్ గ్లోరీ 9381892047.

## ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు మంజూరు



**కారేపల్లి, జూన్ 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధి లోని వెంకట్య తండా గ్రామపంచాయతీ పరిధి లోని భల్లునగర్ తండాలో ప్రజల సౌకర్యార్థం రూ.20 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు మంజూరైనట్లు స్థానిక సర్పంచ్ బానోతు బుల్లి, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో రూ.20 లక్షల రూపాయల వ్యయంతో హట్కర్ రవి ఇంటి నుంచి బానోతు లక్ పతి ఇంటివరకు సీసీ రోడ్డు మంజూరు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో విడతలవారీగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు.గ్రామంలో ఇప్పటికే అనేక మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు.రైతుల పాడిపంటలు, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఇటీవల గ్రామంలో శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు,పూజలను కూడా నిర్వహించి కార్యక్రమాలను విజయవంతం చేసినట్లు వారు తెలిపారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో డాక్టర్ రాజు మృతి



**కారేపల్లి, జూన్ 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రాజు (38)బ్రెయిన్ స్ట్రోక్‌తో బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రెండు నెలల క్రితం ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చికిత్స అనంతరం కోలుకుని ఇంటికి చేరుకున్నారు.అయితే వారం రోజుల క్రితం మరోసారి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ముందుగా ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.చికిత్స కోసం సుమారు రూ.25 లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తిరిగి ఖమ్మంలోని ప్రశాంతి ఆస్పత్రికి తీసుకువచ్చారు.అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామీణ ప్రజల ఆరోగ్యమే తన బాధ్యతగా భావించి, పేదల కష్టాల్లో అండగా నిలిచిన ఆర్ఎంపీ డాక్టర్ రాజు ఇక లేరనే వార్త పోలంపల్లి గ్రామాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. అర్ధరాత్రి అయినా, వర్షం అయినా, ఎండైనా రోగి పిలిస్తే ముందుండే ఆయన సేవా తత్వం గ్రామస్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. డబ్బుకంటే మానవత్వానికే విలువ ఇచ్చిన రాజు మరణం వైద్య రంగానికే కాకుండా గ్రామీణ సమాజానికి తీరని లోటుగా మారింది. ఆయన చిరునవ్వు, సేవాభావం, ఆప్యాయతను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

- **డ్రగ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరూ పోరాడాలి**
- **తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలి**
- **యువత విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు**
- **బోనకల్ ఎస్సై మాచినేని రవి**




**బోనకల్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** మనిషి భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలని బోనకల్ ఎస్సై మాచినేని రవి అన్నారు. సమాజ శ్రేయస్సు, యువత భవిష్యత్తు కోసం ప్రతి పౌరుడు తమ వంతు కృషిచేసి డ్రగ్స్ నివారణకు పాటుపడాలని పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో మాదకద్రవ్యాలపై ఎస్సై రవి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలు స్నేహితులతో తిరుగుతుండగా ప్రతి ఒక్కరూ వారిపై దృష్టి సాధించాలని అన్నారు. తమ పిల్లలు ఎవరితో తిరుగుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని, గత రెండు సంవత్సరాలలో ఖమ్మం జిల్లాలో 500 మందిని డ్రగ్స్ కేసులో పట్టుకున్నామన్నారు. కాబట్టి మన ప్రాంత చుట్టుపక్కల వారు కూడా చాలామంది డ్రగ్స్ సేవించేవారు ఉన్నారని అన్నారు. ఒక్కసారి మన ప్రాంతంలో డ్రగ్స్ అలవాటు పడ్డారంటే మన ఇంట్లోకి వచ్చినట్టే అన్నారు. కాబట్టి మీకు తెలిసిన విధంగా ఎవరైనా డ్రగ్స్ సేవిస్తున్నట్లు తెలిస్తే బోనకల్ పోలీస్ వారికి సమాచారం అందించగలరని ఎస్సై రవి కోరారు. నేటి యువత కేవలం సరదాగా మొదలుపెట్టి, చివరికి తెలియకుండానే మత్తుకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్లో అలవాటుగా మొదలైన ఈ వ్యసనం రానురాను ప్రాణాలను హరించే స్థాయికి చేరుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.